క్లుప్తంగా

హాస్టళ్ల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



భీమవరం కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం : ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, షరతులు లేకుండా అమ్మఒడి పథకాన్ని కుటుంబంలో విద్యార్థులందరికీ మంజూరు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుందర్, టి అప్పలస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం భీమవరం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా నుద్దేశించి మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు నెలకు రూ. 3 వేలు ఇవ్వాలని, అమ్మాయిల రక్షణ కోసం హాస్టళ్ల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి జి గణపతిరావుకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

క్యాంపస్ సెలక్షన్లలో 14 మందికి ఉద్యోగాలు



ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో డీఎన్నార్ కళాశాల అధ్యాపక బృందం

సాక్షి, భీమవరం : పాలకొల్లు చాంబర్స్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్లలో భీమవరం డీఎన్నార్ కళాశాల విద్యార్థులు 14 మంది ఉద్యోగాలు సాధించారని కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు చెప్పారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను మంగళవారం అభినందించారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు), వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్‌జే సోమరాజు, పి.రామకృష్ణంరాజు, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎండీ శిరాజ్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి పి.శిరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

సాక్షి, భీమవరం : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వోదయ మండలి ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్వోదయ మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీజీ అందించిన స్వాతంత్ర్య ఫలాలు అనే అంశంపై రెండు పేజీలకు మించకుండా వ్యాసాన్ని రాసి ప్రధానోపాధ్యాయుడు, ప్రిన్సిపాల్ ధ్రువీకరణ పత్రం ఆగస్టు 6వ తేదీ లోపుగా పంపించాలన్నారు. విజేతలకు పాఠశాల, కళాశాల స్థాయిలో వేరువేరుగా బహుమతులు అందచేస్తామన్నారు. వ్యాసాలను కార్యదర్శి సర్వోదయ మండలి, గాంధీ కస్తూరిబా భవనం, శ్రీరామపురం, భీమవరం-2 అనే చిరునామాకు పోస్టు ద్వారా పంపించాలని ప్రసాదరాజు తెలిపారు.

ఎన్ని నాటకాలాడినా ఫలితం ఉండదు

పెనుగొండ: టీడీపీ ఎన్ని కుయక్తులు పన్నినా, నాటకాలడినా ఫలితం ఉండదని, మరోసారి సీఎం జగన్ ముఖ్యమంత్రి అవడం ఖాయమని విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టరు కొవ్వూరి వేణుమాధవ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంపై విమర్శలు చేశారు. భవిష్యత్ గ్యారెంటీలో టీడీపీ చెప్పి అబద్దాలు తట్టుకోలేక స్టేజీ కూలిపోయిందని, వారి ఏర్పాటు చేసిన స్టేజీకే గ్యారెంటీ లేదని, రాష్ట్ర ప్రజలకు గ్యారెంటీ ఎక్కడదని ప్రశ్నించారు. సరికొత్త మ్యానిఫెస్టో అంటూ చైతన్య రథయాత్ర అంటూ టీడీపీ నాయకులు ప్రజల్లోకి వెళుతున్నా ఎటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో 175 సీట్లు సాధించి జగన్ సీఎం అవడం ఖాయమన్నారు. వాస్తవాలను టీడీపీ గ్రహించాలని హితవు పలికారు.

ఏఎస్ఎన్ఎం కళాశాలలో రేపు జాబ్ మేళా

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో దివీస్ లాబోరేటరీస్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. 2019 నుంచి 2022, 2023 (ఫైనల్ ఇయర్) డిగ్రీ ఏదైనా బీఎస్సీ కెమిస్ట్రీ ఒక సబ్జెక్టు చదివిన, పీజీలో ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎనలటికల్ కెమిస్ట్రీ, ఎం ఫార్మసీ, (పీఏ అండ్ క్యూఏ), బీ ఫార్మసీ చదివిన విద్యార్థులు అర్హులన్నారు. బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలతో హాజరవ్వాలని కోరారు. పూర్తి వివరాలకు కళాశాల వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు. జేకేసీ కోఆర్డినేటర్ కె.భద్రాచలం, ప్లేస్మెంట్ ట్రైనర్ ఎం.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఉచితంగా ప్రభుత్వ సేవలు

కాళ్ల : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకే ఉచితంగా ప్రభుత్వ సేవలు అందుతున్నాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు తెలిపారు. కాళ్ల మండలం ఏలూరుపాడు, బొండాడ పేట గ్రామాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఏలూరుపాడులో నిర్వహించిన కార్యక్రమంలో పీవీఎల్ మాట్లాడుతూ నిస్వార్థంగా సేవలందిస్తున్న వలంటీర్ వ్యవస్థపై జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ దుర్మార్గంగా మాట్లాడటం దారుణమని దుయ్యబట్టారు. వలంటీర్ పనితీరుపై సమావేశంలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంత గొప్ప పరిపాలన గతంలో ఏ నాయకుడు చేయలేదని కితాబులు ఇచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హత ఉంటే ఏ సంక్షేమ పథకం ఆగదు అని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు పీవీఎల్ చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏలూరుపాడు, బొండాడ పేట సర్పంచులు భూపతి రాజు జగ్గరాజు, గోళ్ళ సత్యనారాయణ, జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వర రావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, ఎంపీటీసీలు చిన్నాపరపు రాంబాబు, సత్యనారాయణ, దాట్ల శ్రీనివాస్‌రాజు, మంతెన రవివర్మ, దాట్ల బాపిరాజు, మంతెన రామకృష్ణంరాజు, కోన జోసెఫ్, తహసీల్దార్ కృష్ణారావు, ఎంపీడీవో స్వాతి తదితరులు పాల్గొన్నారు.



కాళ్ల : ఏలూరుపాడులో సర్టిఫికెట్లు అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



భీమవరం అర్బన్ : రాయలంలో సర్టిఫికెట్లను అందిస్తున్న ఆర్డీవో దాసి రాజు

జగనన్న సురక్షకు విశేష స్పందన

ఉండి : మండలంలోని వాంద్రం, పెదపుల్లేరు గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్షకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు దాసరి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో వాంద్రంలో నిర్వహించిన సమావేశంలో 2,300 ధ్రువీకరణ పత్రాలు అందించినట్లు అధికారులు తెలిపారు. అలాగే పెదపుల్లేరు, చినపుల్లేరు గ్రామాలు ఒకే సచివాలయ పరిధిలో ఉండటంతో రెండింటికీ కలిపి సంయుక్తంగా సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2,060 ధ్రువపత్రాలు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి ఎం.రవికుమార్, ఎంపీడీవో ఏవీ అప్పారావు, ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ ఎస్వీఎస్ నాయుడు, సర్పంచ్‌లు పెన్మత్స సావిత్రమ్మ, పెన్మత్స రామరాజు, కరణం పార్వతి, ఈవోపీఆర్డీ కె.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి సంక్షేమానికి రక్ష

ఆకివీడు : జగనన్న సురక్ష కార్యక్రమంతో పేదవాడి సంక్షేమానికి మరింత రక్షణ కల్గిందని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ అన్నారు. స్థానిక సచివాలయం-4లోనూ, కుప్పనపూడి, కోళ్లపర్రులో జగనన్న సురక్ష కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, చీఫ్ విప్ పడాల శ్రీనివాసరెడ్డి, కమిషనర్ జీ.కృష్ణమోహన్, సర్పంచ్‌లు సత్యవతి, అనురాధ, మెంటే లక్ష్మణరావు, కేశిరెడ్డి దిలీప్, పాశిం నర్సింహారావు, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ కందుల వాణీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం

వీరవాసరం : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం వీరవాసరం, కొణితివాడ గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, మండల స్థాయి అధికారులు ప్రత్యేకంగా సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యల పట్ల తక్షణం స్పందించడం జరిగింది. లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గా నాగమల్లేశ్వరరావు(బాబు), తహసీల్దార్ ఎం.సుందర్రాజు, ఎంపీడీవో కే జ్యోతి, మండల ప్రత్యేక అధికారి బి.సుజాతరాణి, గూడూరు ఓంకారం, చికిలే మంగతాయారు, బీశెట్టి లక్ష్మి, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, గొలగాని సత్యనారాయణ, మానుకొండ ప్రదీప్‌కుమార్, కడలి ధర్మారావు, గెడ్డం భాస్కరరావు, నూకల కనకారావు, నాగరాజు పద్మకళ, పి.సైదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి

భీమవరం అర్బన్ : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కుల, ఆదాయ, నివాస తదితర ధ్రువీకరణ పత్రాలు అందించి అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్డీవో దాసి రాజు అన్నారు. భీమవరం మండలంలోని రాయలం గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు 5,610 సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఉభయ గోదావరి జిల్లాల సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీవో కె.వెంకటలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ కోమటి రాంబాబు, కొట్టి కుటుంబరావు, చినిమిల్లి నాగన్న, తోట నాగు, పంచదార శ్రీను, అడబాల అర్జునరావు, చినిమిల్లి నరసన్న, గొట్టుముక్కల పద్మరాజు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గ్రంధి ఆధ్వర్యంలో భీమవరం అభివృద్ధి

భీమవరం (ప్రకాశంచౌక్) : ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలోనే భీమవరం నియోజకవర్గం అభివృద్ధి చెందిందని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య అన్నారు. పట్టణంలోని 20, 21వ వార్డులకు సంబంధించి సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న వలంటీర్లపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని వారి వ్యాఖ్యలను తిప్పికొట్టాలని కోరారు. రాబోయే ఎన్నికలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు ప్రజలు అండగా ఉండాలని కోరారు. అనంతరం వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. 8వ వార్డు సచివాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి లబ్ధిదారులకు పలు రకాల సర్టిఫికెట్లు అందచేశారు. 34వ వార్డులో జేసీఎస్ కన్వీనర్ గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు (తాతరాజు) లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందచేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుగంధర్, వన్ టౌన్ జేసీఎస్ కన్వీనర్ నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్యప్రకాష్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సభాపతి, రేవూరి గోగురాజు, మెంటే బలరాం, మానేపల్లి నాగేశ్వరరావు, గంటా సుందర్‌కుమార్, కందికట్ల ఎడ్వర్డ్, పేరిచర్ల సత్యనారాయణరాజు, పాలవెల్లి మంగ, బొక్కా గోపి, బొక్కా సూర్యకుమారి, జంగం మాణిక్యాలరావు, నరహరిశెట్టి అబ్బులు, గ్రంధి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



పాలకోడేరు : పెన్నాడ అగ్రహారంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న పీవీఎల్

పాలకోడేరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు అన్నారు. మంగళవారం శృంగవృక్షం, పెన్నాడ అగ్రహారం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. పెన్నాడ అగ్రహారంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పీవీఎల్ మాట్లాడుతూ గత ప్రభుత్వానికి, ఇప్పటి ప్రభుత్వానికి తేడా తెలుసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న వలంటీర్లపై పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మరోసారి మోసం చేయాలని కల్లబొల్లి మాటలతో చంద్రబాబు, దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్ మీ ముందుకు వస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, మంతెన సుబ్రహ్మణ్యంరాజు, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, సర్పంచులు చిల్లా అనూష, జంగం సూరిబాబు, బొల్లా శ్రీనివాస్, వైస్ ఎంపీపీలు ఆదాడ లక్ష్మీ తులసి, షోడదాసి నరేష్, ఎంపీటీసీలు ఆరేపల్లి పెద్ద వెంకటస్వామి, భారతి సూర్యకళ, ఇంటి బాబులు, ఆరేపల్లి సత్యనారాయణ, సిడగం శ్రీను, పిల్లా శ్రీను, ఆరేపల్లి చిన్నబ్బులు సురగాని నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.



భీమవరం ప్రకాశం చౌక్ : 20వ వార్డులో సర్టిఫికెట్లు అందచేస్తున్న తోట భోగయ్య, నల్లం రాంబాబు



ఉండి : వాంద్రంలో ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ఆకివీడు : ధ్రువపత్రాల్ని పంపిణీ చేస్తున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి



వీరవాసరం : లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

సాక్షి, భీమవరం : ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర మంగళవారం సాయంత్రం భీమవరం ప్రకాశం చౌక్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణ కమిటీ సైకిల్ యాత్ర బృందానికి స్వాగతం పలికి వారి మద్దతు తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి పెద్దిరాజు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ సైకిల్ యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ యాత్ర ద్వారా ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులను కలసి వారి సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో బి.వాసుదేవరావు, సీహెచ్ పావని, జిల్లా అధ్యక్షులు పి.వాసు, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ జాన్, జిల్లా కమిటీ సభ్యులు జీ ధనుష్, టీ నాగేంద్ర, బి గణేష్, తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు

ఆకివీడు : లోతట్టు ప్రాంతాల్లో అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు నిందారోపణలు చేస్తున్నాయని నగర పంచాయతీ వైస్ చైర్మన్ పుప్పాల పండు విమర్శించారు. స్థానిక భుజబలరాయుడు మంచినీటి చెరువు వద్ద ఏళ్ల తరబడి పేరుకుపోయిన ఫిల్టర్‌బెడ్‌లోని మట్టి ఇసుకను లోతట్టు ప్రాంతాలకు తరలించడంపై ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన మంగళవారం తీవ్రంగా ఖండించారు. గత కొన్నేళ్లుగా పంచాయతీకి చెందిన ఫిల్టర్ బెడ్ మట్టి ఇసుకను ఇదే విధంగా ఉపయోగించుకున్నారన్నారు. ప్రస్తుతం మట్టి ఇసుకను బాలికోన్నత పాఠశాలలో క్రీడా ప్రాంగణం లోతట్టుగా ఉండటంతో దానిలో పూడ్చామన్నారు. దీంతో విద్యార్థులకు ముంపు బెడద తప్పిందని పండు చెప్పారు. అవిధంగా మాదివాడలోని దళిత పేట ప్రధాన రహదారి మార్జిన్‌లోనూ, రాళ్ల చెరువు గట్టును బహిర్భూమిగా ఉపయోగించకుండా ఆప్రాంతాన్ని, లోతట్టుగా ఉన్న శాఖా గ్రంథాలయ ప్రాంతాన్ని పూడ్చివేయడం తప్పా అని పండు ప్రశ్నించారు. అభివృద్ధికి ఇది అడ్డుకాదా అన్నారు. మట్టిఇసుకను అమ్ముకున్నారనడం వారి అవివేకమన్నారు. గతంలో ఇదే మట్టి ఇసుకను టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులకు అడ్డంగా ఉపయోగించారని పండు ధ్వజమెత్తారు. స్థానిక గాలిబ్ చెరువు గోడ నిర్మాణంలోనూ, పంచాయితీ పనుల్లోనూ మట్టి ఇసుకను వినియోగించిన దాఖలాలున్నాయన్నారు. ప్రతిపక్షాలు హుందాగా వ్యవహరించాలని, వారికి ఎమ్మెల్యే తోడుకావడం బాధాకరంగా ఉందని పండు అన్నారు. నగర పంచాయతీ అభివృద్ధికి ప్రతిపక్షాలు సూచనలు, సలహాలిస్తూ ముందుకు తీసుకువెళ్లాలని పండు అన్నారు. వైఎస్సార్‌సీపీ మాజీ ఎంపీటీసీ అంబటి రమేష్, దళిత పేట మహిళలు పాల్గొన్నారు.



రాళ్ల చెరువు వద్ద రోడ్డు మార్జిన్‌లో నీరు నిలబడకుండా మట్టిఇసుకను పోశామని చూపుతున్న పండు

కేంద్ర ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను అమలుచేయాలి

సాక్షి, భీమవరం : రైతులు ఏడాదిపాటు చేసిన పోరాటానికి దిగివచ్చి కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మద్దతు ధరలు గ్యారెంటీ చట్టాన్ని తేవాలని, రుణ విమోచన చట్టం చేయాలని, విద్యుత్ సంస్కరణలు నుంచి వ్యవసాయాన్ని మినహాయించాలని సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం డిమాండ్ చేసింది. మంగళవారం భీమవరంలోని సీఐటీయూ కార్యాలయంలో అఖిలపక్ష రైతు సంఘాలు, కార్మిక సంఘాలు సమావేశం అఖిలభారత అగ్రగామి కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షుడు లంకా కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్, జిల్లా ఉపాధ్యక్షుడు చింతకాయల బాబురావు మాట్లాడుతూ రుణ విమోచన చట్టం తీసుకువచ్చి రైతుల ఆత్మహత్యలను నివారించాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకుంటే రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి రైతులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు నాయకులు తమ్మినేని నాగేశ్వరావు, దండు శ్రీనివాసరాజు, ఎం.రామాంజనేయులు, కె జార్జి, జక్కంశెట్టి సత్యనారాయణ, జేఎన్వీ గోపాలన్, బి.వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.



సంయుక్త కిసాన్ మోర్చా సమావేశంలో సంఘీభావం తెలుపుతున్న నాయకులు

లక్ష్య సాధనకు పట్టుదలతో శ్రమించాలి



విద్యార్థులకు ఇంజినీరింగ్ పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం : లక్ష్యసాధనకు పట్టుదల ఎంతో అవసరమని మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్, తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ జె.మధుబాబు అన్నారు. స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్‌వర్మ మాట్లాడుతూ ముందుగా మూడు బ్రాంచ్‌లతో ప్రారంభమైన తమ కళాశాలలో నేడు 12 కోర్సులతో , ప్రతి ఏటా పెద్ద ఎత్తున ప్లేస్‌మెంట్స్ అందిస్తూ విద్యార్థులు ఉద్యోగాలు పొందేలా చేయడంలో నిరంతరం కళాశాల యాజమాన్యం, సిబ్బంది కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లకు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం జగపతిరాజు, కళాశాల గౌరవ చైర్మన్ పి.కృష్ణంరాజు, ఉపాధ్యక్షులు గోకరాజు రామరాజు, సాగి విఠల్ రంగరాజు, కేవీఎస్ విజయ నర్సింహారాజు, కేవీ మురళీకృష్ణమరాజు, బీహెచ్‌పీఎస్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన

పాలకోడేరు : జగనన్న ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు అన్నారు. మంగళవారం ఆయన పెన్నాడలో పలు రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ఇటీవల తాను పెన్నాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు కొన్ని సమస్యలు గుర్తించామని అన్నారు..వాటిని ప్రభుత్వానికి నివేదించగా తొలి విడతగా ఈ గ్రామంలో 6 సీసీ రోడ్లు, ఒక గ్రావెల్ రోడ్ నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే పంచాయతీ నిధులు రూ.5 లక్షలు ఈ పనులకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. సగంలో ఆగిపోయిన ఈ భవన నిర్మాణానికి మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలు కేటాయించినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు, మంతెన సుబ్రహ్మణ్యం రాజు, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, సర్పంచ్ చిల్లా అనూష సత్యనారాయణ, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసీ ఎంపీటీసీ ఆరేపల్లి పెద్ద వెంకటస్వామి, ఇంటి బాబులు, శిడగం శ్రీను ఆరేపల్లి చిన్నబ్బాయి, సురగాని నాగేశ్వరరావు, పాలా రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పెన్నాడలో రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న పీవీఎల్, చిత్రంలో ఎంపీపీ చంటి రాజు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మొగల్తూరు: సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. రామన్నపాలెం పంచాయతీ పిప్పళ్ల వారితోటకు చెందిన పిప్పళ్ల భారతీ వెంకటలక్ష్మి అనారోగ్యానికి గురయ్యారు. మంగళవారం రామన్నపాలెం-1 సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రూ.90 వేలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆమెకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బందెల ఏలిషా, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు అయితం ధనలక్ష్మి, ఆకన దుర్గ, నాయకులు కర్రి ఏసుబాబు, గుత్తుల రాధాకృష్ణ, అనంత సుబ్రహ్మణ్యం, అయితం బాబులు, పిప్పళ్ల పండు, అడ్డాల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చీఫ్‌విప్ ప్రసాదరాజు పరామర్శ

రామన్నపాలెం పంచాయతీ పిట్టావారిపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు కొల్లాబత్తుల సత్యానందం అనారోగ్యానికి గురయ్యారు. ఆయన్ని మంగళవారం చీఫ్ విప్ ముదునూరి ప్రసదరాజు పరామర్శించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా వింజమూరి

నరసాపురం రూరల్: పద్మశాలి సంఘం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శిగా నరసాపురం మండలం చిట్టవరం గ్రామానికి చెందిన వింజమూరి నాగ వెంకట సురేష్ కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు ఉమ్మడి పద్మశాలి సంఘం అధ్యక్షుడు వానపల్లి నాగరాజు నుంచి నియామకపు ఉత్తర్వు అందుకున్నట్టు సురేష్ కుమార్ తెలిపారు. జిల్లాలో పద్మశాలీ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

వలంటీర్ సేవ.. గర్వంగా ఉంది



ప్రతినెలా ఒకటో తేదీ ఉదయమే నా క్లస్టర్ పరిధిలోని లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్నాను. ఏ కారణం చేతనైనా లబ్ధిదారు అందుబాటులో లేకుంటే వారు ఉన్న చోటకు వెళ్లి పింఛన్ అందజేస్తున్నాను. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సఖిరెడ్డి సత్యవతికి రాజమండ్రి వెళ్లి పెన్షన్ అందజేశాను. వలంటీర్‌గా సేవ చేస్తున్నందుకు గర్వపడుతున్నాను.

– మళ్ల శ్రీనివాస్ వలంటీర్, కొణితివాడ, వీరవాసరం

సొంత బిడ్డలా సేవలు



వేంద్రలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్ పాలా గంగాదేవి

మా వలంటీర్ పాలా గంగా దేవి సొంత బిడ్డలా మమ్మల్ని ఆదుకుటుంది. నా భర్త పక్షవాతంతో బాధపడుతుంటే ప్రభుత్వం ఇచ్చే పింఛన్ సొమ్మును ప్రతి నెలా ఒకటో తారీఖు అందిస్తోంది. వైద్యం కోసం ఆసుపత్రిలో చేరితే అక్కడకు వచ్చి పింఛన్ ఇస్తోంది. గత ప్రభుత్వంలో పంచాయతీ ఆఫీసు చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు వలంటీర్ మా ఇంటికే పింఛన్ అందిస్తోంది. ఏ పథకాలు వచ్చినా మాకు చెబుతుంది.

– భూపతిరాజు విజయలక్ష్మి, వేంద్ర

నాడు - నేడు పనులు త్వరితగతిన పూర్తిచేయాలి



స్థానిక మండల పరిషత్ హాలులో నాడు - నేడు పనులపై సమీక్షిస్తున్న ఎంఈఓ, ఎంఈఓ-2

ఆకివీడు : నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఈఓ ఏ.రవీంద్ర సూచించారు. స్థానిక మండల పరిషత్ హాల్‌లో మంగళవారం ప్రధానోపాధ్యాయులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత పనులను 31 పాఠశాలల్లో ప్రారంభించారన్నారు. రూ.10 కోట్ల వ్యయంతో ఆయా పనులు చేపట్టారని, ఇప్పటి వరకూ రూ.3.50 కోట్లు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. సివిల్ వర్కులకు సంబంధించిన పనులు పూర్తి చేస్తే మిగిలిన సొమ్ము వెంటనే విడుదల అవుతుందని చెప్పారు. పెయింటింగ్, బోర్డులు, బల్లలు, ఇరత్రా పనులను రాష్ట్ర వ్యాప్త కాంట్రాక్టర్ చేపడతారన్నారు. విద్యుత్, మరుగుదొడ్లు, వాటర్ వర్క్స్, ఇతర మరమ్మతులు, ఫ్లోరింగ్, టైల్స్ వంటివాటిని స్థానికంగా చేపట్టినట్లు చెప్పారు. 80 శాతం పనులు పూర్తయ్యాయని మిగిలిన పనుల్ని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని ఎంఈఓ చెప్పారు. సమావేశంలో ఎంఈఓ-2 సీతారామయ్య, నాడు-నేడు పనుల పరిశీలకుడు బొడ్డు రవి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.